
ప్రజాశక్తి

శుక్రవారం 9 ఆగస్టు 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి- కందుకూరు

అనధికార బ్యారన్ల నిర్మాణం, పరిమితికి మించి పొగాకు పండించడం రైతులకు శ్రేయస్కరం కాదని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు అన్నారు. 27వ పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. కొనుగోలు తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం కొత్తగా నిర్మించిన పరిపాలన భవనం, ఆధునీకరించిన భవనాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. బోర్డు సూచనలను పాటించాలన్నారు. పొగాకు సెక్రటరీ దివి వేణుగోపాల్ , రీజినల్ మేనేజర్ లక్ష్మణ రావు , రామాంజనేయులు, రైతు నాయ ుకులు,రైతులు , పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



వేలం కేంద్రంలో పరిశీలిస్తున్న ఈడి శ్రీధర్‌బాబు

ప్రభుత్వ మెడికల్‌కు నిర్లక్ష్యపు చీడ..!

- పిజి సీట్లు కేటాయింపుల్లో అలసత్వం
- పేద విద్యార్థులకు గుదిబండ
- నేడు ఆరోగ్య శాఖ మంత్రి రాక

నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీకి నిర్లక్ష్యపు చీడ పట్టుకుంది. 2013 ఏసి సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభించారు. భారీ వ్యయంతో నిర్మాణం చేసినా విద్యార్థులకు అవసరమైన పిజి సీట్లు సాధించడంలో పాలకుల నిర్లక్ష్యంతో పేద మెడికల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో ఏడాది 170 మంది మెడికల్ విద్యార్థులకు సీట్లు కేటాయిస్తున్నారు. ప్రస్తుతం 800 వరకు మెడికల్ కాలేజీలో చదువుతున్నారు. కొన్ని డిపార్ట్‌మెట్‌లకు మాత్రమే పిజి సీట్లు కేటాయించగా అనేక డిపార్ట్‌మెంట్‌లకు అవకాశం లేదు. నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పరిస్థితి దయనీయంగా ఉంది. ఇక్కడ పనిచేసే డాక్టర్లు సగం మంది తమ సొంత వ్యాపారాల్లో బిజీగా ఉంటున్నారు. సాధారణ రోగులకు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జిల్లాకు రానున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి కాలేజీపై చర్చించి రోగులు, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి అనుబంధంగా 2013లో ఏసి సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీ నిర్మాణం చేశారు. అప్పట్లో రూ.318 కోట్లతో దీనిని నిర్మించారు. పేద విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మంచి వసతులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనం ఉంటుంది. టంగా మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది. మెడికల్ కాలేజీకి ప్రతేడాది 170 మెడికల్ సీట్లు వస్తున్నాయి. మెడికల్ కాలేజీ వచ్చిన తరువాత దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో కొంత మేర వసతులు కల్పించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అనేక మంది పేద రోజులు దీనిని ఉపయోగించుకుంటున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్లక్ష్యానికి గురవుతోంది. కేవలం ఎంబిబిఎస్ కాకుండా పిజి చేస్తేనే వైద్య రంగంలో ప్రత్యేక గుర్తింపు వస్తుంది. నాలుగన్నర సంవత్సరం మెడిసిన్ పూర్తి చేసిన తరువాత పిజి కోసం విద్యార్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ రంగంలో లేకపోవడంతో బయట ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో లక్షలాది రూపాయలు దీని కోసం ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో పేద మెడిసిన్ విద్యార్థులు పిజికి దూరమవుతున్నారు. అధికారపార్టీ నేతలు ఇక్కడ మెడికల్ కాలేజీకు పిజి సీట్లు సాధించడంలో చొరవ చూపడం లేదనే విమర్శలున్నాయి. ప్రస్తుతం 800 నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుతున్నారు. వీరందరూ పిజి కోసం ఎదురుచూస్తున్నారు ప్రస్తుతం అనస్థిషియా, ఫిడియాట్రిక్ విభాగాలకు మాత్రమే పిజి సీట్లు కేటాయించారు. సర్జరీ మెడిసన్, ఆర్థోపిడిక్, రేడియోలజీ, ఇఎన్‌టి విభాగాలకు సంబందించి పిజి సీట్లు కేటాయింపు లేదు. జనరల్ మెడిసన్, గైనకాలజిస్ట్ విభాగాలకు మాత్రం దరఖాస్తు చేశారు. ఈ సీట్లు సాధించడానికి పాలకులు ప్రత్యేక ప్రయత్నాలు చేయాల్సి ఉండగా ఆ దిశగా ఏలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. ప్రభుత్వం తమవైపు నుంచి ఎలాంటి ప్రయత్నమూ చేయడం లేదు. అధికారుల నిర్లిప్తత ఉంది. ఇవి కాకుండా మెటర్నిటీ ఆసుపత్రి కొత్త భవనం, అలాగే ఆడిటోరియం నిర్మాణం చేయాల్సి ఉంది. పిజి హాస్టల్ రావాల్సి ఉంది. డెంటల్ కాలేజీ ను సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రిగా మార్పు చేయాలి, ఆసుపత్రి, మెడికల్ కాలేజీలో ల్యాబ్ సదుపాయం ఏర్పాటు చేయడంతోపాటు, పర్నిచర్ కొరతను తీర్చాలని విద్యార్థులు, రోగులు ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పరిస్థితి కనిపించడం లేదు. నేడు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ నగరానికి రానున్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక సమావేశం కానున్నారు ఈ సమస్యలపై ఆయన స్పందిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు..

వైద్యుల పనితీరుపై అసంతృప్తి..!

నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పనితీరుపై రోగుల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రతి రోజూ వెయ్యి నుంచి 1500 మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. ప్రస్తుతం అందరు డాక్టర్లు ఉన్నప్పటికీ రోగులకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. మొత్తం డాక్టర్లలో సగం మంది ఉదయం 9 గంటలకు వచ్చిన బయోమెట్రిక్ హాజరు వేయడం అటు తరువాత తమ సొంత వైద్యశాలకు వెళ్లి అక్కడే విధులు నిర్వహి స్తున్నారు. సాయంత్రం వచ్చి మళ్లీ బయోమెట్రిక్ వేస్తున్నారనే విమర్శ లున్నాయి. వైద్యాధికారులు పర్యవేక్షణ లేక ోపోవడంతో రోగులకు మెరుగైన సేవలందించాల్సిన వైద్యులు ఇలా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని రోగులు విమర్శస్తున్నారు. మంత్రి వైద్య సేవలపైనా దృష్టిపెట్టాలని కోరుతున్నారు.





కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

యానాదుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కలెక్టర్ ఒ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో యానాదుల గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి చెంచయ్య మాట్లాడుతూ ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనుల బాధలను గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉపాధ్యాయ నియామకాల కోసం పోటి పరిక్షలకు సిద్ధమౌతున్న గిరిజన నిరుద్యోగులకు ఉచితంగా డిఎస్‌సి కోచింగ్ ఇవ్వడానికి ఐటిడిఏ కి అనుమతి ఇవ్వడం సంతోషకరమన్నారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరిగిరి దయాకర్ ఉన్నారు.

వయనాడ్ దుర్ఘటనను

జాతీయ విపత్తుగా ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

కేరళలోని వయనాడ్ ప్రాంతంలో చోటు చేసుకున్న వరద ముప్పును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. అయ్యప్ప గుడి ప్రాంతం నుంచి వేదాయ పాలెం సెంటర్ వరకు పార్టీ ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల వయనాడ్ లో వర్షాలు వల్ల వరద నీరు సృష్టించిన బీభత్సంలో ఊర్లకు ఊర్లే కొట్టుకుపోయాయన్నారు. కొండ చరియలు విరిగి పడి 400 మందికిపైగా మృతిచెందారన్నారు. ఇంకా అనేకమంది ఆ కొండ చరియలు, బురద మధ్య ఇరుక్కుపోయి ఉన్నారన్నారు. ఈ ఘటనలో వేలాదిమంది నిరాశ్రయులు కావడంతో దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ఘటనలో నిరాశ్రయులైన వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సహాయ నిధి వసూళ్ల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతా సంపత్ కుమార్,ఎస్‌డి. రఫీ అహ్మద్ ,కండె కోటేశ్వరావు, డివైఎఫ్ఐ నాయకులు డబ్బుగుంట శ్రీనివాసులు, 26వ డివిజన్ సిపిఎం శాఖ సభ్యులు నరసింహారెడ్డి, ఎస్ కే. నజీర్ వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి నగర్ శాఖ కార్యదర్శి సిహెచ్ హజరత్తయ్య, అయ్యప్ప గుడి ఆటో స్టాండ్ సెంటర్ అధ్యక్ష కార్యదర్శులు, శంకర్, కష్టారెడ్డి, మురళి ఉన్నారు.

ప్రజాశక్తి దినపత్రిక సిబ్బంది వయనాడ్ వరద బాధితుల సహాయార్థం గురువారం విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కె.కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌ఛార్జి యువి రమణయ్య, స్టాఫర్ పి.బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం బుద్ధదేవ్ భట్టాచార్య

బెంగాల్ మాజీ సిఎం మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు

సాధారణమైన జీవితాన్ని సాగిస్తూ, తన పేరుకు తగిన విధంగా సౌమ్యంగా వ్యవహరిస్తూ ప్రజాసేవకు అంకితమైన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం అగ్రనేత బుద్ధదేవ్ భట్టాచార్య నిజాయతీకి నిలువెత్తు నిదర్శనమని సిపిఎం జిల్లా కమిటీ కొనియాడింది. గురువారం ఉదయం బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య కోల్‌కత్తాలో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న సిపిఎం కార్యదర్శి మూలం రమేష్ సంతాప ప్రకటన విడుదల చేశారు. బుద్ధదేవ్ భట్టాచార్య వయసు 80 ఏళ్లు అని, ఆయన 2000 సంవత్సరం నుంచి 2011 వరకు 11 ఏళ్ల పాటు బెంగాల్ సిఎంగా బాధ్యతాయుతంగా పనిచేశారన్నారు. బుద్ధదేవ్ భట్టాచారి మృతికి సిపిఎం జిల్లా కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుందన్నారు. ఆయన కుటుంబానికి సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. సిపిఎం నగర, రూరల్ కమిటీలు బుద్ధదేవ్ భట్టాచారి మృతికి సంతాపం ప్రకటించాయి.



బుద్ధదేవ్ భట్టాచార్య,
పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి (ఫైల్)

సస్యరక్షణతో పంటలకు మేలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా దోమపోటు నష్టాన్ని నివారించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త డాకర్ పరమశివ సూచించారు. గురువారం వ్యవసాయాధికారి వివి శిరీష రాణి ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్, శాస్త్రవేత్త డాక్టర్ పరమశివ తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు గ్రామంలోని వరి పొలాలను పరిశీలించారు. పొలాల్లో సుడిదోమ పోటును గుర్తించారు. చిరు పొట్ట దశలో ఉన్న వరి పంటను సుడిదోమ అని తెలిపారు. వర్షాలతోపాటు చల్లటి వాతావర ణం, పురుగు మందులను విచక్షణ రహితంగా పిచికారీ చేయ డంతో సుడిదోమ విజంభిస్తుందని తెలిపారు. తగిన స స్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని గణనీయంగాని వారించవచ్చని వ్య వసాయ శాస్త్రవేత్త డాక్టర్ పరమ శి వ, ఏడిఎ రాజ్ కుమార్, ఎంఏఓ శిరీష రాణి సూచించా రు. కార్యక్రమంలో ఎంఇఒ ప్రసన్న, విఏఎలు ఎస్.డి షర్మిల, పీ. శివకుమా ర్, జి. సుమం త్, పీ. వినీల్ పాల్గొన్నారు.



వరి పంటలను పరిశీలిస్తున్న అధికారులు

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని కొండసముద్రం గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని సైడు కాలువల్లో మురుగు పేరుకుపోయి నీటిపారుదల ఆగిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ పాలకవర్గం ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది సైడు కాలువలలోని మురుగు, చెత్తా చెదారాన్ని తొలగించారు. గత కొన్ని రోజులుగా సైడ్ కాలువల పక్కనే ఉంచారు. దీనివల్ల మరిన్ని పారిశుధ్య సమస్యలు, ఇబ్బందులు తలెత్తడంతో ఆ చెత్తను అక్కడ నుంచి తొలగించారు. అనంతరం గ్రామంలో దోమలు విజంభించకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పంచాయతీ సిబ్బంది గ్రామం అంతా బ్లీచింగ్ చల్లారు. ఈ పారిశుధ్య పనుల్లో పంచాయతీ సిబ్బంది ఘట్టమనేని శ్రీనివాసులు ఉన్నారు.



యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : కషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు, వలెటి వారిపాలెం వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ ఆద్వర్యంలో పోకూరు రైతులకు మినుము, మిరప నారు పెంపకంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మినుములో అధిక దిగుబడి తీసుకోవ డానికి ముందుగా పచ్చిరొట్ట పైర్లను విత్తి పొలంలో కలియాదున్నాలని సూచిం చారు. అనంతరం పోకూరు గ్రామంలో వేరుశెనగ పంటను పరిశీలించారు సూక్ష్మ దాతులో పాలను గమనించి వాటి నివారణకు సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, వివేక్, మాయాంక్, వివి పాలెం మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ ఉన్నారు.



రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు

10న యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లూరు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ వార్షిక దినోత్సవం సందర్భంగా గుడ్లూరులో ఈనెల 10న స్వర్ణోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు యుటిఎఫ్ మండల కార్యదర్శి మక్కిన రమేష్ గురువారం తెలిపారు.కావలి రోటరీ క్లబ్ వారి ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు విచ్చేసినట్లు ఎంత తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

వక్ఫ్ బిల్లుకు ఎంపిలు వ్యతిరేకంగా ఓటు వేయాలి

'ఆవాజ్' రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లుకు రాష్ట్రంలోని ఎంపిలందరూ వ్యతిరేకంగా ఓటు వేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్ట సవరణలు బలోపేతానికి కాదని, మరింత బలహీన పరచడానికే ఈ చట్టసవరణలను ప్రవేశపెడుతున్నారన్నారు. చట్ట సవరణ వల్ల బడా బాబులకు వక్ఫ్ భూములు కట్టపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ బిల్లును అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకించాలన్నారు. మైనారిటీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియావుల్ హాక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు ఇప్పటికే వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని ప్రభుత్వాలు వక్ఫ్ బోర్డు ను బలోపేతం చేయాల్సింది పోయి బలహీనపరిచేందుకు, మైనారి టీలను ఆర్థిక ఎదుగుదలకు అడ్డుపడుతున్న నేపథ్యంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటింగ్ చేయాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ మైనారిటీల ఆర్థికంగా వెనుకబాటుకు గురిచేసే విధంగా బిజెపి పాలన ఉందని ప్రతి ఒక్కరు బిజెపి విధానాలను ఖండించాలన్నారు. ఐద్వా నగర కార్యదర్శి మాట్లాడుతూ బిజెపి విధానాల వల్ల దేశంలో అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి చేసే విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అజీజ్ మాట్లాడుతూ మైనారిటీల స్కాలర్‌షిప్లు, త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370, ఇప్పుడు వక్ఫ్ చట్ట సవరణలు ఇవన్నీ మైనార్టీల రక్షణ కోసం కాదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీల ఆస్తుల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. లాయర్ హామీదా, మహబూబ్ బాషా, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ జానీ బాషా, షేక్ మునీర్, షేక్ నజీర్ భాష, షేక్ జానీ బాషా, షేక్ సమీవుల్లా, డివైఎఫ్ఐ సభ్యులు శేఖర్, గణేష్ నగర అధ్యక్షురాలు సుబ్బమ్మ ఉన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రశాంతంగా 'ఎస్‌ఎంసి' ఎన్నికలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ప్రశాంతంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసి) ఎన్నికలు నిర్వహించారు. ఈఈ ఎన్నికల్లో అధి క శాతం పాఠశాలల్లో టిడిపి కూటమి మద్దతుదారులు ఏకగ్రీ వంగా ఎన్నిక కావడం ఒక విశేషం అయితే ఎన్నికలు జరిగిన పాఠశాలల్లోనూ వైసిపి మద్దతుదారులు ఘోర పరాజయం పాలుకావడం మరో విశేషం. మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి ప్ర కటించిన మేరకు ఎస్ఎంసి ఎన్నికల ఫలితాలు ఇలా వున్నాయి. మండలంలో 54 ప్రాథమిక, 8, ప్రాథమి కోన్నత, 6 ఉన్నత పాఠశాలల వంతున మొత్తం 68 పాఠ శాలు ఉండగా, వాటిలో 42 ప్రాథమిక, 6 ప్రాథమికోన్న త, 4 ఉన్నత పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఏకగ్రీవ మయ్యాయి. వాటిని మినహాయిస్తే 12 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 2 ఉన్నత పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు జరిగిన 16 పాఠశాలల్లో కూడా టిడిపి మద్దతుదారులు ఘన విజయం సా ధించడం విశేషం.

వైసిపి మద్దతుదారులు పరాజయం

ఎస్ఎంసి ఎన్నికల్లో వైసిపి మద్దతుదారులు పరాజయాన్ని మూట కట్టుకొంది. వరిగొండ జిల్లా పరిషత్ హై స్కూ ల్లో ఎస్ఎంసి చైర్మన్ పదవి కోసం టిడిపి, వైసిపి మద్దతుదారుల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. టీడీపీ నాయకులు కోడూ రు శ్రీనివాసులు రెడ్డి (చిన బాబి రెడ్డి) రంగంలో దిగారు. ఆయన ప్రతిపాధించిన నె ల్లూరు ధనమ్మ అత్యంత మెజారిటీతో గెలుపొందగా, ప్ర త్యర్థి వైసిపి మద్దతుదారు ఈగ రామారావు కేవలం మూడు ఓట్లతో ఘోర ఓటమి పొందారు. గెల ుపొందినవారు ప్రమాణ స్వీకారం చేశారు. ఉప సర్పంచ్ హ రికష్ణరెడ్డి, ఉప్పల కిషోర్ గౌడ్, మురళి, మణికం ఠ, రాజేంద్ర, సురేష్ ఉన్నారు.



వరిగొండ హైస్కూల్ ఎస్‌ఎంసి చైర్మన్‌తో పాఠశాల సిబ్బంది

వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును వ్యతిరేకించాలి : సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు :పార్లమెంటులో వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లుకు టిడిపి జనసేన, వైసిపి పార్టీలు వ్యతిరేకించాలి సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక ఆజాద్ సెంటర్ ఇన్సాఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులు మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికే ఏకంగా 40 సవరణలు సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెడుతున్నారని దీనిని వ్యతిరేకించాలని తెలుగుదేశం, జనసేన, వైసిపిని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, లతీఫ్ అహ్మద్, వెంకటేశ్వర్లు, మస్తాన్ బాబు, రియాజ్, మస్తాన్, బక్షు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ రాక

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేడు నగరంలో పర్యటించనున్నారు. ఒంగోలు నుంచి రోడ్డు మార్గంలో శుక్రవారం నగరానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు జిజిహెచ్ ,మెడికల్ కళాశాలను సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు.

టీ స్టాల్‌ను తగులబెట్టిన దుండగలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో అంకమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న టీస్టాల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి తగులు పెట్టారు. అంకమ్మ దేవాలయం ఎదురుగా ఉండే టీ స్టాల్‌ను వైసిపికి ముఖ్య అనుచరుడైన మునగల కష్ణారెడ్డి నిర్వహిస్తున్నాడు. ఆయన మాజీ ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి వీరాభిమాని. టీ స్టాల్ తాళాలు తీసి లోపలికి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు అనుమానిస్తున్నారు. టీ స్టాల్ ను తగలబెట్టిన విషయం కందుకూరు పట్టణ దావానుల వ్యాపించడంతో ప్రజలు అక్కడికి చేరుకొని సంఘటన ఎలా జరిగిందని అరాతీయడంతో పాటు టీ స్టాల్ యజమాని కష్ణారెడ్డిని పరామ ర్శించారు. కంద ుకూరు పట్టణ పోలీసులు ఎలా జరిగిందనే విషయంపై ఆరాతీయడం ప్రారం భించారు. కందుకూరు డిఎస్‌పి శ్రీనివాసరావు తో పాటు సీఐ హాఫీస్ భాషా ఎస్ఐలు వచ్చి పరిశీలించారు. దర్యాప్తులో వాస్తవాలు తెలనున్నాయి.



బాధితుడితో మాట్లాడుతున్న పోలీసులు

ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పరిసర ప్రాంతాల్లో చిరపరిచితులు తమ సేవా కార్యక్రమాలతో ప్రజాభిమానం పొందిన కుటుంబం సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి కుటుంబం. సురేష్ రెడ్డి పెద్ద కుమారుడు సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కందుకూరు కోవూరు రోడ్డులో గల మానసిక వికలాంగుల కేంద్రంలో గురువారం అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి మోహన్ కిశోర్ రెడ్డి ల మిత్రబందం, మనోజ్, షబ్బీర్, ఘనంగా నిర్వహించారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-కందుకూరు :ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కట్టా వెంకటేశ్వర్లు అత్తంటి వీరయ్య ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో తనిఖీల్లో భాగంగా 32 బ్యాచ్ లుగా ఏర్పడి 2841 సర్వీసులను తనిఖీ చేశారు. అందులో 225 సర్వీసులు అదనపులోడు వాడుకుంటున్నట్లు గుర్తించారు. వారికి అపరాధ రుసుం విధించారు. కందుకూరు డివిజన్ లోని ముగ్గురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నాను.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- ఉలవపాడు : అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో ఎపిటిఎఫ్ వార్షికోత్సవ మహాసభలు విజయనగరంలో జరుగుతున్న నేపథ్యంలో నెల్లూరు టౌన్ హాల్లో జరిగే సంఘం జిల్లా మహాసభ లలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం ఉలవపాడు మండల ప్రధాన కార్యదర్శి షేక్. అబ్దుల్ రహీమ్, ఐఫియా కౌన్సిలర్ పి.వి. సుబ్బారావు పేర్కొన్నారు. ఆయా సభలలో విద్యా రంగ సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు.

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-ఉలవపాడు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుసూచనతో ఉలవపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి అభివద్ధి సొసైటీ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీకి చైర్మన్ తో పాటు ఏడుగురు సభ్యులను నియమిస్తూ జిల్లా అధికారులు నుంచి ఆదేశాలు వచ్చాయి. కమిటీకి చైర్మన్‌గా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, ప్రథమప్రాధాన్యత సభ్యులుగా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వ్యవహరిస్తారు.సభ్యులుగా వర్ధినేని శ్రీనివాస్ (చాగొల్లు), డాక్టర్ బి.వి పవన్ (ఉలవపాడు), సన్నెబోయిన ప్రభావతి (ఉలవపాడు), జి.హరీష్ (మెడికల్ ఆఫీసర్), ఎన్. విజయ (ఎంపీడీవో), బి.విజయమ్మ (పంచాయతీ కార్యదర్శి) ఉంటారు. ఐదేళ్లపాటు వీరు పదవుల్లో కొనసాగుతారు. సభ్యులు వర్ధినేని శ్రీనివాస్, డాక్టర్ పవన్ తోపాటు మెడికల్ ఆఫీసర్ హరీష్ లు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

10న ఎపిటిఎఫ్ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి - నెల్లూరు :ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నగరంలోని టౌన్ హాల్లో ఆగస్టు 10వ తేదీన నిర్వహించే విద్యా వైజ్ఞానిక జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేంద్ర రెడ్డి, పిచ్చిబాబు తెలిపారు. ఈ మేరకు వారు ఓ ప్రకటనలో తెలిపారు. జయప్రదం చేయాలన్నారు.

బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు రుణ బకాయిలను వెంటనే చెల్లించాలని ఇండియన్ బ్యాంకు శాఖవరం బ్రాంచ్ మేనేజర్ షేక్ షాహుల్ సూచించారు.గురువారం మండలంలోని కొనసముద్రంలో పొదుపు గ్రూపు మహిళలకు ఈ మేరకు అయన అవగాహన కల్పించారు. షాహుల్ మాట్లాడుతూ తమ బ్యాంకు పరిధిలో మండలం లోని శాఖవరం, కొండసముద్రం, కలవళ్ల, నలదలపూరు, విఆర్ కోట, తూనుగుంట తదితర గ్రామాలకు చెందిన దాదాపు 250 పొదుపు మహిళా గ్రూపులు ఉన్నాయన్నారు. బ్యాంకు సిబ్బంది షేక్ జిలాని, గ్రామ నాయకులు ఘటమనేని సుబ్బారావు, ఉన్నం సురేష్ బాబు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



పలుచోట్ల విద్యా కమిటీ ఎన్నికలు


సిపిఎం బలపరచిన అభ్యర్థి గెలిచిన దృశ్యం

సిపిఎం బలపరచిన అభ్యర్థి గెలుపు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

విద్యా కమిటీ ఎన్నికల్లో సిపిఎం బలపరచిన అభ్యర్థులు గెలుపు నెల్లూరు కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగు గ్రామంలో దామరమడుగు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యాకమిటీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. విద్య కమిటీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.చైర్మన్ గా ఎస్.కె సిరాజ్ బాషా, వైస్ చెర్మన్ గా చింత అఖిల సిపిఎం తరపున ఎన్నికయ్యారు. కో ఆప్షన్ సభ్యులుగా సోమారెడ్డి మల్లికార్జున్ రెడ్డి, గరికపాటి.సురేష్, ఒకటో వార్డు మెంబర్ పుచ్చకాయ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పని సరి

ప్రజాశక్తి -వరికుంటపాడు

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేయుచున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ -పంటను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రామాపురంలో ఈ - పంట నమోదు ప్రక్రియను గురువారం పరిశీలించారు.ఈ -పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనుటకు, బ్యాంకులలో



పంట రుణాలు పొందుటకు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో నష్టపోయిన పంటలకు ప్రభుత్వ సహాయం పొందుటకు అర్హత కలిగి ఉంటారని తెలిపారు. కౌలుకు పంటలు సాగు చేయుచున్న రైతులు తప్పకుండా కౌలు కార్డులు తీసుకొని పంట నమోదు చేయించుకున్నట్లయితే ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం ఉంటుంది కాబట్టి కొత్తగా కౌలు కార్డు కావాల్సిన రైతులు తమ రైతు సేవ కేంద్ర సిబ్బందిని లేదా గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించినట్లయితే వెంటనే కౌలుకార్డు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు కంది, మినుము పంటలలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించి అవసరం మేరకే సరైన మోతాదులో క్రిమిసంహారక మందులను వాడుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రామాపురం అగ్రికల్చరల్ అసిస్టెంట్ కనసాని వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్, హాస్టల్ వసతి కల్పించాలి

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం "జనవాణి"లో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకి 'ఐఏఎస్ చేయాలన్న మెరిట్ పేద విద్యార్థి తరపున ప్రభుత్వ నుంచి ఆర్థిక సహాయం కోసం' కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ గురువారం వినతి పత్రం సమర్పించారు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే కార్యక్రమం లో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాల్గొని వినతి పత్రాలు తీసుకొని, సమస్యలను తెలుసుకొని సమస్యలపై అప్పటికప్పుడు అధికారులకి ఫోన్ చేసి పరిష్కరించాలని సూచిస్తున్న తరుణంలో కావలి నియోజకవర్గ దగదర్తి మండలం, శ్రీరామపురము జనసేన కార్యకర్త మల్లికార్జున్ కుమార్తె అత్యధిక శాతం ఉత్తీర్ణతతో డిగ్రీ పూర్తిచేసి ఐ.ఏ.ఎస్. కోచింగ్ కోసం ఆర్థిక స్థోమతలేక ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం కోరారు. అళహరి సుధాకర్ స్వయంగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయములో నిర్వహిస్తున్న 'జనవాణి'లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకి వినతి పత్రం సమర్పించారు. ఏ.పి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రభుత్వము తరుపున ఎస్సీ - ఎస్టీ లకు ఉచితంగా హాస్టల్ ఫెసిలిటీతో పాటు ఉచిత కోచింగ్ ఉండేది! అది ఇప్పుడు తెలంగాణాలో కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఆసౌకర్యంలేని కారణంగా ఈవిషయము శ్రీ పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకెళ్లాలని కోరారు. అసంబ్లీలో కూడా మాట్లాడుతాను అని భరోసా ఇచ్చారు. అదే విధంగా ఆర్థికసాయం కూడా ఈవిద్యార్థి కి అందేవిధంగా కూడా సహాయం జరిగేలా ప్రయత్నిస్తానని తెలిపారు.

నూతన దంపతులకు 'ఎంఎల్ఎ కావ్య' ఆశీర్వాదన

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు.కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ - నారాయణ కల్యాణ మండపంలో జరిగిన ఏలూరు వెంకట కృష్ణయ్య - హాజరతమ్మ దంపతుల కుమారుడు తరుణ్ కుమార్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను


ఆశీర్విదిస్తున్న ఎంఎల్ఎ

ఆశీర్వదించారు. పట్టణంలోని షాదీ మంజిల్ లో జరిగిన చీకటి బాబురావు - కేశమ్మ దంపతుల కుమారుడు కళ్యాణ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు..కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో జరిగిన మేదరమెట్లశ్రీనివాసులు రెడ్డి- వాసంతి దంపతుల కుమారుడు భానుప్రతాప్‌రెడ్డిగంధపు నలుగు కార్యక్రమంలో పాల్గొని వరుడిని ఆశీర్వదించారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నెల్లూరు రెడ్ క్రాస్ కేన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ టి. లక్ష్మి (గైనకాలజిస్ట్) గురువారం కేన్సర్ నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఖాదర్బీ, రహీం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ అలీమ్, గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమశెట్టి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ టి. లక్ష్మి మాట్లాడుతూ మన జీవన శైలి మారినందున కేన్సర్ బారిన పడేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని తెలిపారు. మనం తినే ఆహార పదార్థాలలో రసాయన పదార్థాలు, రంగులు, కల్తీలు ఉండటం వలన కేన్సర్ వ్యాధి ఎక్కువగా వస్తున్నదని, పిల్లలు జంక్ ఫుడ్స్ కు



అలవాటు పడుతున్నారన్నారు. దానివల్ల కేన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. గుడ్లు, పాలు, తాజా పండ్లు, కూరగాయలు, చేపలు తినడం మంచిదన్నారు. ప్లాస్టిక్ ను ఎక్కువ వాడటం వలన, ప్లాస్టిక్ క్యాన్ లలో నీళ్ల తాగడం వాడటం వలన కేన్సర్లు ఎక్కువగా చూస్తున్నామన్నారు. స్టీల్, సీసాలు, డబ్బాలు వాడటం మంచిదని, పొగాకు ఏ రూపంలో అయినా కేన్సర్‌కు దారితీస్తుందన్నారు. వ్యాయామం చాలా అవసరం అని ఇంట్లో చేసిన తిండితినడం మంచిదని తెలిపారు.సంవత్సరం లో ఒకసారి వివాహిత పొట్ట స్కాను, రొమ్ము స్కాను చేయించుకోవడం వలన కేన్సర్ లక్షణాలు రాకమునుపే తెలుసుకోవచ్చన్నారు. ఆరంభ దశలోనే కనుగొనవచ్చు అన్నారు.మగవారికి 40సంవత్సరాల తర్వాత పొట్ట స్కాన్ అవసరం అని, చిన్నపిల్లలకు, ఆడపిల్లలకు, మగపిల్లలకు తమ 9వ సంవత్సరం తర్వాత హెచ్.పి.వి. టీకావేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో కన్యాకుమారి, సిస్టర్ పి. పద్మజ, చైతన్య డిగ్రీ కాలేజీ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ సాయితేజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొవిజన్ షాపులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక మైథిలి హాల్ సెంటర్ శాంతినగర్ ఒకటో లైన్ మెయిన్ రోడ్డులో ఉన్న ఓ ప్రొవిజన్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రొవిజన్ షాపులోని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంలో సుమారు రూ.6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని దుకాణం యజమాని సుబ్బారావు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.


కోవూరులో నూతన కమిటీ ఎన్నిక


కావలిలోో నూతన కమిటీ ఎన్నిక


ఇందుకూరుపేటలో నూతన కమిటీ ఎన్నిక


ఆత్మకూరులో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు హై స్కూల్ విద్యా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గురువారం కుడుముల సుబ్రమణ్యం ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో నిర్వహించిన విద్యాకమిటీ ఎన్నికలు విడవలూరు హైస్కూల్ విద్యా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అన్ని పార్టీల కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోదరుడు కుడుముల సుబ్రహ్మణ్యం శాసన సభ్యులు వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా కృషి చేస్తామని తెలిపారు ఈ ఎన్నికలకు సహకరించిన వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కృష్ణ చైతన్య యాదవ్, సిపిఎం నాయకులు తుళ్లూరు గోపాల్, టిడిపి నాయకులు మాతూరు శ్రీనివాసరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పాఠశాలల్లో హెడ్మాస్టర్లు తల్లిదండ్రులైన ఓటర్ల చే ఆయా తరగతి గదిలో సభ్యుల ఎన్నిక నిర్వహించారు. తరగతి గదిలో చేతులెత్తే పద్ధతి ద్వారా సభ్యుల ఎన్నికను నియమ నిబంధనలతో పగడ్బందీగా నిర్వహించారు. మండల పరిధిలోని గాంధీజన సంఘం జెడ్పీ హై స్కూల్ లో ఎస్ఎంసి ఎన్నికల్లో ఇరు గ్రూపుల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆ పాఠశాల వద్దకు చేరుకొని ఇరు వర్గాల వారిని చెదరగొట్టి.. ఎన్నికను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. సభ్యుల ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని హెడ్మాస్టర్లు శాలువాతో సన్మానించారు. ఎన్నికలను ఎంఇఒ 1, 2 లు జానకీ రామ్, మల్లయ్య లు పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యకమిటీ చైర్మన్‌గా సనుమూరు సురేఖ ఎంపికయ్యారు.2024 విద్య సంవత్సరానికి గాను నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా గురువారం మండలంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో భాగంగా నరసాపురం ప్రాథమిక పాటశాలలో విద్యార్థుల తల్లి తండ్రులు అందరూ కలిసి సనుమురు సురేఖను తమ మద్దతు ద్వారా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వింజమూరు రామశేషమ్మ, ఉపాధ్యాయురాలు కాకు మాధవీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

పాఠశాలలను ప్రగతి పథంలో నడపడానికి పాఠశాల నిర్వహణ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖ అధికారులు ఎం. దిలీప్ కుమార్, పివి రత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని 69 పాఠశాలల్లో గురువారం పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) ఎన్నికలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, బడి బయట పిల్లలు లేకుండా చూడడం వంటి కార్యక్రమాల కోసమే కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అన్ని పాఠశాలల్లో ఏర్పడిన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రథమ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎక్స్ అఫిషియో సభ్యులు 6 మందిని, కోఆప్టెడ్ సభ్యులు ఇద్దరని ఎన్నుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని 44 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత ,5 ఉన్నత పాఠశాలలుకు సంబంధించి పాఠశాల నిర్వహణ కమిటీలన్నీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ తెలిపారు. మండలంలోని పాఠశాలలలో ప్రశాంత వాతావరణంలో నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన సభ్యులందరూ కలిసి ఆయా పాఠశాలలకు ఏకగ్రీవంగా చైర్మన్ లను ఎన్నుకున్నారు మండల కేంద్రమైన దగదర్తి లో ఉన్నత పాఠశాల చైర్మన్ గా షేక్ నజీర్ బాషా కట్టుబడి పాలెం ఉన్నత పాఠశాల చైర్మన్ గా మాలపాటి ప్రసన్న, దుండిగ ఉన్నత పాఠశాల చైర్మన్ గా గోగుల లక్ష్మీకాంతం, ఊచగుంటపాలెం చైర్మన్ గా. మస్తానయ్య,రామలింగపురం ఉన్నత పాఠశాల చైర్మన్ గా వడ్లపూడి.వెంకటేశ్వర్లు ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు71, మండల ప్రాథమికోన్నత పాఠశాలలు 06, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 10, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 01,మోడల్ స్కూల్01 పాఠశాలల్లో గురువారం ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ 2 ధనలక్ష్మి తెలియజేశారు.పల్లవోలు ప్రాథమిక పాఠశాలలో కోరం లేక ఎన్నిక వాయిదా పడిందని ఆమె తెలిపారు.సమస్యాత్మక ప్రాంతాలలో ఎస్సై విశ్వనాథరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేశారు.

ప్రజాశక్తి-ఎచీశీఅవా

కావలి వైకుంఠపురం 35,38వ వార్డుల్లోని కావలి పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో గురు వారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఇందులో స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. వారు తరగతికి ముగ్గురు చొప్పున ఒక్కో తరగతికి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.వారిలో కలికాయి మేఘమాలని స్కూలు కమిటీ అధ్యక్షురాలు గాను, ఎందేటి స్వాతిని ఉపా ధ్యక్షులుగాను, సత్యనారాయణ, రాములు కో ఆప్షన్ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందుకు కావలి వైకుంఠపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటశివకుమార్, ఉపాధ్యాయులు ఎలికం సుబ్రహ్మణ్యం, నందనవనం మధుసూదన రావు, ఏకుల భారతి, మద్దిలేటి విజయలక్ష్మిలు, విద్యార్థుల తల్లిదండ్రులకు, వార్డు లోని పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కష్ణారెడ్డి ఆదేశాల మేరకు 12వ వార్డు లోని సాయిబాబా గుడి స్కూల్ మున్సిపల్ స్కూల్ నందు అరుంధతి పాలెం మున్సిపల్ స్కూల్లో విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఈ ఎన్నికలలో సాయిబాబా గుడి మున్సిపల్ స్కూల్ చైర్మన్ గా కుడుముల మౌనిక, వైస్ చైర్మన్ యశోద, అరుంధతి పాలెం స్కూల్ చైర్మన్ గా కత్తి లక్ష్మీ ప్రశాంతి, వైస్ చైర్మన్ గా తగరపు కస్తూరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిలలో గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. ఈ సందర్భంగా సోమశిల ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్ఎంసి కమిటీ ఎన్నికల్లో విద్యా కమిటీ చైర్మన్‌గా గుండు రాధా, వైస్ చైర్మన్ పరుచూరు సంపూర్ణ గెలుపొందారు. గెలుపొందిన చైర్మన్, వైస్ చైర్మన్ ను యోగు పెంచలయ్య అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గువ్వల పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, కొప్పాల నరసింహులు, పొంగూరు మురళి, ముక్కు నాగరత్నం, ఉదయగిరి శ్రీకాంత్, గుండు మధు, పోకల శ్రీనివాసులు రెడ్డి, పెరుమాళ్ళ రవి, పెంచలయ్య చంటి, ముక్కు మస్తాన్ గౌడ్, చిన్న మస్తాన్ గౌడ్, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

పజాశక్తి-ఉదయగిరి

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి, ఏపీ ఆర్ ఎస్ గండిపాలెం జరిగే ఎన్నికలకు ఆయన పాల్గొని ఆయన మాట్లాడుతూ మొత్తం మండలంలోని 60 పాఠశాలల్లో1 ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి, 6 జిల్లా ఉన్నత పాఠశాలలు, 53 మండల పరిషత్ ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రశాంతంగా స్వేచ్ఛ వాతావరణం లో ఎన్నికలు ముగిశాయన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో విద్యా కమిటీల పదవి కాలంతో గడువు ముగియడంతో నూతనంగా విద్యా కమిటీలను ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా గురువారం ఆత్మకూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో గెలుపొందిన సయ్యద్ తహసిన్ సుల్తానా తమ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి అని దీనిపై ఆమె ఇతర పార్టీకి చెందిన వ్యక్తిగా కొందరు చేస్తున్న ఊహాగానాలు నమ్మవద్దంటూ ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో విద్యా కమిటీ చైర్మన్ సయ్యద్ తహసిన్ సుల్తానా తో కలిసి సమావేశం నిర్వహించిన ఆత్మకూరు పట్టణ రూరల్ తెలుగుదేశం నేతలు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల.చంద్ర రెడ్డి, తెలుగుదేశం పార్టీ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టి గుండాల.బుజ్జిరెడ్డి, అంబటి. నాగేశ్వరరావు సయ్యద్. నిషార్ తదితరులు హాజరయ్యారు..

ఇద్దరు మహిళలు మధ్య ఘర్షణ హత్యాయత్నంకు దారి తీసిన వైనం

- ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ :ఒకే అపార్టుమెంట్ లో నివాసముంటున్న ఇద్దరు మహిళల నడుమ చోటు చేసుకున్న వివాదం హత్యాయత్నంకు దారి తీసిన సంఘటన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జెఆర్ పేట సమీపంలోని నారాయణరెడ్డి అపార్ట్ మెంట్ లో నల్లగొండ్ల గ్రామానికి చెందిన లెక్కల వెంకటేశ్వర్లురెడ్డి భార్య లెక్కల రాజేశ్వరి, ఆత్మకూరు పట్టణానికి చెందిన సీతారామశాస్త్రి భార్య జె గాయత్రిలు నివాసముంటున్నారు. ఈ రెండు కుటుంబాలకు చెందిన మహిళల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో గురువారం స్థానికంగా ఓ ప్రయివేటు కాలేజీలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న గాయత్రి విధులకు వెళ్లేందుకు ఉదయం స్కూటీ తీస్తుండగా హఠాత్తుగా వచ్చిన రాజేశ్వరి గాయత్రి కళ్ళలో కారం చల్లి కత్తితో దాడి చేసింది. దీంతో గాయత్రి అరుపులు కేకలు వేయడంతో అపార్ట్ మెంట్ లోని స్థానికులు అప్రమత్తమై రాజేశ్వరి చేతిలోని కత్తిని లాక్కొని పెద్ద ప్రమాదాన్ని తప్పించారు.రక్త గాయాలతో ఉన్న గాయత్రిని ఆత్మకూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలాన్ని ఆత్మకూరు సిఐ జీ వేణు, ఎస్ఐ ముత్యాలరావు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :భారత్ మాల నేషనల్ హైవే 67 కు అవసరమైన భూసేకరణ రైతుల నుంచి చేసిన అధికారులు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని వెంటనే ఇప్పించాలని రైతు సంఘం నాయకులు ఆర్డిఒ మధులతను ఆమేరకు వారు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అనంతసాగరం మండలం లో భారత్ మాల నేషనల్ హైవే 67 నిర్మాణానికి భూ సేకరణ పలువురు రైతుల నుంచి సేకరించారన్నారు. ఎంతోకాలం గడుస్తున్నా ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వకపోవుటతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లె గ్రామ రైతులు నష్టపరిహారం కోసం ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిని కలిసి కలిశారు. గ్రామంలో 36 మంది రైతుల వద్ద నుంచి భూమిని సేకరించారని అందుకు సంబంధించిన నోటీసులను కూడా ఇచ్చి ఉన్నారని తెలిపారు .ఈ నోటీసులకు సంబంధించి పూర్తి వివరాలను అనంతసాగరం మండల తహశీల్దారు కి సమర్పించి ఉన్నామని చెప్పారు .నష్టపరిహారం సొమ్ము ఇంత వరకు ఇవ్వలేదని సదరు సొమ్మును ఇవ్వాలని వినతి పత్రం సమర్పించామన్నారు. రైతుల వెంట నెల్లూరు జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అనంతసాగరం ఆత్మకూరు మండలాల రైతు సంఘాల నాయకులు గంట లక్ష్మీపతి, కష్ణ ప్రసాద్, కష్ణ మోహన్, సాదిక్ హుస్సేన్, ఖాజా రసూల్ తదితరులు ఆర్డీవో ని కలిసిన వారిలో ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:జల జీవన్ మిషన్ ఇంటింటా సర్వే పకడ్బందీగా సచివాలయ సిబ్బంది చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్. ఏ ఈ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలోజల జీవన్ మిషన్ పల్స్ సర్వే పై మండలంలోని 35 మంది సచివాలయం సిబ్బందికు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఏ ఈ అవగాహన కల్పించారు. ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే ఈ సర్వే ప్రతి ఇంటిలో కుళాయి ఉందా లేదా అనే విషయం గురించి సర్వే చేసి యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ సర్వేను సిబ్బంది అలసత్వం వహించకుండా పూర్తిస్థాయిలో సర్వేను పూర్తి చేయాలని కోరారు.

మంత్రిని కలిసిన స్వచ్ఛందసేవా సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి-ఉదయగిరి:రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ని రాష్ట్ర స్వచ్ఛందసేవా సంస్థల సమాఖ్య ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల గడ్డ. రామానాయుడు ను రాష్ట్ర స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు అటవీ సంరక్షణ, జన సంరక్షణ మిషన్, చెరువుల అభివృద్ధి చిన్నపిల్లల కార్యక్రమాలు గురించి, మంత్రి కి వివరించారు.కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య, అధ్యక్షులు పి.వి .రమణయ్య, రాష్ట్ర కార్యదర్శి పి. ప్రకాష్ ,రాష్ట్ర అడ్వైజర్ సలహాదారు ,మామిడిపల్లి బాలగంగాధర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి:కావలికి గురువారం విచ్చేసిన ఏ. పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరుమామిడి సుబ్బరాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంతోకాలంగా అపరిశ్కతంగాఉన్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అయన రాష్ట్ర సమస్యల గురించి కావలి మున్సిపాలిటీలో జరుగుతున్న సమస్యలపై మాట్లాడారు.సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లె అంకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా కార్యదర్శిగుంజి కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులుయేండ్లురి ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన మాజీ టిడిపి అధ్యక్షురాలు

ప్రజాశక్తి-కోవూరు

కోడవలూరు మండలం మాజీ టిడిపి మహిళా అధ్యక్షురాలు కామాక్షి యాదవ్ కొడవలూరు తహశీల్దార్ కే. స్ఫూర్తిను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొడవలూరు లోని రెవెన్యూ సమస్యలను పారిశుధ్య సమస్యలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-కావలి

స్థానిక విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు , ఎన్.ద్వారకనాథ చౌదరి అధ్యక్షతన 82వ క్విట్ ఇండియా దినోత్సవ సభజరిగింది . పాఠశాల ప్రత్యేక దినోత్సవాలను ఎన్నింటినో జరిపి, విద్యార్థులలో విద్యతో పాటు విలువలను దేశభక్తిని పెంపొందించడంలో భాగంగా ఈరోజు ఆగస్టు విప్లవం అని పిలువబడే "క్విట్ ఇండియా" దినోత్సవాన్ని జరుపుతున్నట్లు , ప్రధానోపాధ్యాయులు చౌదరి చెబుతూ తమపాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా పనిచేసి న , సామాజిక కార్యకర్తగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న శారదని ఈనాటి కార్యక్రమా నికి వక్తగా ఆహ్వానించామన్నారు.సి .శారద మాట్లాడారు.కార్యక్రమంలో షరీఫ్ , బ్రహ్మారెడ్డి, శ్రీహరి, శ్రీనివాసరెడ్డి తదితర ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు తహశీల్దారు గా బాధ్యతలు చేపట్టిన వి సుధీర్‌ని రూరల్ టిడిపి నాయకులు గురువారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దారును శాలువాతో సత్కరించి, బొకేలతో సత్కరించారు. రూరల్ మండల పరిధిలోని పంచాయతీల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, తలచిరు బాబు నాయుడు, మద్దినేని నారాయణ, చంద్ర మల్లికార్జున నాయుడు, నావినేని పెంచలనాయుడు, కొండ్రెడ్డి రమణారెడ్డి, మాదాల శ్రీనివాసులు నాయుడు తదితరులు ఉన్నారు.

పాఠశాలలో నిలిచిన ఎన్నిక

ప్రజాశక్తి-వరికుంటపాడు :మండలంలో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో 55పాఠశాలలో ఎన్నికలు జరగగా 3 పాఠశాలల్లో ఫోరమ్ లేక నిలిచిపోయాయి. మండలంలో 58పాఠశాలకుగాను 53 పాఠశాలలు ఏకగ్రీవం అవగా నార్త్ కొండాయపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాల్లో ఎన్నికలు జరిగాయి.మహమ్మదాపురం ప్రాథమిక పాఠశాల, జంగంవారిపల్లి ప్రాథమిక పాఠశాల, తూర్పు బోయమాడుగుల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఫోరమ్ లేక నిలిచిపోయినట్లు ఎంఇఒ లు సాహుద్దీన్, రమణయ్య తెలిపారు.

బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి-కోవూరు:కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలు మేరకు కోవూరు గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్ 135 దొమ్మర పాళెం, సాయి బాబా మందిరం దగ్గర ఆర్‌డబ్ల్యుఎస్ వారి సహకారంతో బోరింగ్ పంపు మెకానిక్ శ్రీనివాసులు పంపు రిపేర్ చేయించారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జి నాటకరాణి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.


మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

నాడు-నేడు భవనం పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం:మండలం సోమశిల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికలను మండల విద్యాధికారులు ఎం జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాడు నేడు పనుల్లో ఆగిపోయిన అసంపూర్తిగా ఉన్న స్కూల్ భవనాన్ని పరిశీలించారు. ఎస్ఎంసి మొదటి సమావేశంలో బిల్డింగ్ తీర్మానం ప్రవేశపెట్టాలని ప్రధానోపాధ్యాయులు గుండుబోయిన పెంచలయ్యకు మండల విద్యాధికారులు సూచించారు.

ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి సీడీపీఓగా పద్మావతి

ప్రజాశక్తి-ఉదయగిరి:

ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్చార్జ్ సీడీపీఓగా పద్మావతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టులోని సీడీపీఓ పచ్చల లావణ్య సెలవులతో వెళ్లడంతో బాధ్యతలు చేపట్టానన్నారు.

బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కావలి

బిట్రగుంటలో రైల్వే ఆస్తులను ఉపయోగపెడుతూ ఏదైనా రైల్వే యూనిట్ ఏర్పాటు చేయాలని రైల్వే డిఆర్ఎంని కందుకూరి వెంకటసత్యనారాయణ గురువారం విజయవాడ లోని రైల్వే డి.ఆర్.ఎం. నరేంద్ర పాటిల్ని, కలిసి, బిట్రగుంట రైల్వే అభివృద్ధిని గురించి అక్కడ ఉన్న 900 ఎకరాల భూమిని ఎలా ఉపయోగించాలని చర్చించారు. బిట్రగుంటలో రైల్వేకి సంబంధిం చిన కోచ్ ఫ్యాక్టరీ, మెట్రో పోస్ట్ ఫ్యాక్టరీ, అలాగే వ్యాగిన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ,లేదా వీల్ అండ్ ఎక్సెల్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు ఉన్నవన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమంకి 82 ఏళ్లు

ప్రజాశక్తి-కావలి

దేశ స్వాతంత్ర్యం సాధించడం కోసం మహాత్మా గాంధీ ప్రారంభించిన "క్విట్ ఇండియా" ఉద్యమంకి నేటికి 82 ఏళ్లని సామాజిక వేత్త ముడిగండ్ల మాలకొండారెడ్డి తెలిపారు. పట్టణం లోని వెంగళ రావు నగర్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలుర)లో గురువారం క్విట్ ఇండియా ఉద్యమంలో త్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ దిగ్గజ క్విట్ ఇండియా నినాదాన్ని 1942 లో యూసఫ్ మెహర్ అలీ అందించారు.పాఠశాలప్రధానాచార్యులు నరేంద్ర శ్యామ్ సుధాకర్ మాట్లాడుతూ సామూహిక శాసనోల్లంఘన ఉద్యమాన్ని 8-8-1942 న గాంధీజీ ప్రారం భించారు.కార్యక్రమంలోఉపాధ్యాయులు జి.సురేఖ, బి.కిషోర్, టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఇసుక రీచ్ ను ఆత్మకూరు ఆర్డీవో మధులత గురువారం పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ అనుమతి పత్రాలు ఉంటేనే ఇసుకను లోడింగ్ చేయాలన్నారు. ఇసుక రీచ్ వద్ద రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట తహసీల్దార్ స్వప్న, ఆర్ఐ సురేంద్రలు ఉన్నారు.